సంచలన వార్తలకు

# నేడు

TELUGU DAILY

బుధవారం 2.4.2025 | హైదరాబాద్ సంపుటి 2 సంచిక 334 | పేజీలు - 4 వెల:రూ.2 www.nedudailynews.com



## ఆగని మృత్యుఘోష

### *2700 దాటిన మరణాలు

మయన్మార్: భూకంప మృతుల సంఖ్య అంతకంతకే పెరుగుతోంది. శుక్రవారం భూకంపం సంభవించిన ప్రాంతంలో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా సాగుతోంది. శిథిలాలను తొలగించినా కొద్దీ మృతదేహాలు బయటపడుతున్నాయి. ఇప్పటివరకు 2,719 మంది మృతదేహాలను వెలికితీశారు. స్థానిక మీడియా తాజాగా ఈ విషయాన్ని వెల్లడించింది. మృతుల్లో 5 ఏళ్లలోపు చిన్నారులు 50 మంది ఉన్నారని తెలిపింది. మరో 4,521 మంది గాయపడ్డారని, ఇంకో 441 మంది ఆచూకీ లభ్యం కావాల్సి ఉందని పేర్కొంది.

ఇప్పటికే సైనిక పాలన, (మిగతా 2లో)

# 6 నక్సల్స్ జిల్లాలు

* నక్సల్స్ రహిత భారత్ లక్ష్యం * 2026 నాటికి నక్సలిజాన్ని నిర్మూలిస్తాం * కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం

ఢిల్లీ: నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గాయి.. 2026 నాటికి పూర్తిగా అంతం చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. 2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని మోదీ ప్రభుత్వం పూర్తిగా నిర్మూలిస్తుందని అమిత్ షా పేర్కొన్నారు. నక్సల్ రహిత భారత్‌ను నిర్మించే దిశగా మనం మరో మైలు రాయిని చేరుకున్నామన్నారు.



ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా వరుస ఎన్‌కౌంటర్‌లు చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ కాల్పుల్లో అనేక మంది మావోలు హతమవుతున్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతపై అమిత్ షా తాజాగా స్పందించారు. దేశంలో నక్సలిజాన్ని అంతం చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం కఠినమైన విధానాన్ని అవలంభిస్తున్నట్లు చెప్పారు. దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారని.. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు.

నేడు భారత్‌లో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గాయి. తద్వారా కొత్త మైలురాయిని సాధించాం. మోదీ ప్రభుత్వం నక్సలిజం పట్ల కఠినమైన విధానాన్ని అవలంభిస్తోంది. మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి కృషి చేస్తున్నాము. 2026 మార్చినాటికి నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తాం' అని అమిత్ షా వ్యాఖ్యానించారు.

**నివేదికల ప్రకారం..**

హోంమంత్రిత్వ శాఖ రూపొందించిన నివేదికల ప్రకారం.. దేశంలో నక్సల్స్ (మిగతా 2లో)



# భారత్ 100%

### సుంకాలు వసూలు చేస్తోంది

అమెరికా: భారత్ సహా పలు దేశాలపై ప్రతీకార సుంకాలను విధించేందుకు అగ్రరాజ్యం అమెరికా సిద్ధమైంది. టారిఫ్‌ల విషయంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 2న తుది నిర్ణయం ప్రకటించనున్నారు. ట్రంప్ విధించబోయే ప్రతీకార సుంకాల డెడ్‌లైన్ దగ్గరపడుతుండటంతో ఈ అంశంపై ఉత్కంఠ నెలకొంది. అయితే, సుంకాల విషయంలో ఎలాంటి మినహాయింపులు ఉండవని ట్రంప్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ అంశంపై వైట్‌హౌస్ తాజాగా (మిగతా 2లో)



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

# విధ్వంసమే నినాదం

హైదరాబాద్: హెచ్‌సియు వ్యవహారంలో సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వ్యవహారంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి, సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహార శైలిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు తీవ్రంగా స్పందించారు. తొలుత పర్యావరణ పరిరక్షణ పేరుతో చాలా మంది పేదల ఇండ్లను కూల్చివేశారని మండిపడ్డారు. ఆ తర్వాత అభివృద్ధి పేరుతో గిరిజన గ్రామాలను వెంబడించారని.. బంజరు భూములు, బల్లులు కూడా గుడ్లు పెట్టవు అన్నారని.. ఇప్పుడు మీరు జంతువుల గూళ్ళను వెంటాడి సామూహిక హత్యలు చేస్తారంటూ మండిపడ్డారు. మీ సమర్థన? అభివృద్ధా? ప్రభుత్వ భూమా? మీది ప్రభుత్వమా లేక బుల్డోజర్ కంపెనీనా? మీరు ఎన్నికైన ప్రతినిధినా లేక రియల్ ఎస్టేట్ ఏజెంట్‌నా? అంటూ ప్రశ్నించారు. విధ్వంసం మీ ఏకైక నినాదం.. మీ ఖజానాను దాఖలు చేయడమే ఏకైక నినాదం.. నేను మిమ్మల్ని అడుగుతున్నాను రేవంత్‌రెడ్డి.. మీ బుల్డోజర్లు వారాంతంలో, రాత్రి పూట ఎందుకు నిరంతరాయంగా పనిచేశాయి? మీరు కోర్టుకు ఎందుకు భయపడుతున్నారు? మీరు ఏమి దాచారు? అంటూ తీవ్ర స్థాయిలో స్పందించారు.

**కేటీఆర్ ట్వీట్...**

ఈ సందర్భంగా సోషల్ మీడియాలో హెచ్‌సీయూ భూముల్లో బుల్డోజర్లు చదును చేస్తుండడంతో అక్కడి అటవీ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో జింకలు అక్కడ ఏం జరుగుతుందో తెలియక ఆగమాగం అవుతున్నాయి. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. పెద్ద సంఖ్యలో అర్ధరాత్రి మోహరించిన బుల్డోజర్లతో నెమళ్లు అరుపులతో అటవీ ప్రాంతం దద్దరిల్లింది. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. కంచె గొచ్చిబౌలిలోని హెచ్‌సీయూ సమీపంలో ఉన్న 400 ఎకరాల భూమిని ఇటీవల కాంగ్రెస్ అమ్మేయాలని కాంగ్రెస్ సర్కారు నిర్ణయించింది. ఆ స్థలాన్ని చదును చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ఈ క్రమంలోనే పెద్ద ఎత్తున బుల్డోజర్లను మోహరించారు. చదును చేయడాన్ని విద్యార్థులు అడ్డుకున్నారు. ఆ భూమి యూనివర్సిటీదేనని పేర్కొంటున్నారు. ప్రకృతి విధ్వంసాన్ని ఆపాలని.. అక్కడ ఉంటున్న జీవరాశిని కాపాడాలని విద్యార్థులతో పాటు పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

**విద్యార్థుల ఆందోళన..**

కంచ గచ్చిబౌలి భూముల వివాదం (మిగతా 2లో)



# రైల్‌రోకో కేసు కొట్టివేయండి

### మాజీ సీఎం కేసీఆర్ వినతి

హైదరాబాద్: తెలంగాణ ఉద్యమం సందర్భంగా చేసిన రైల్‌రోకో ఘటనకు సంబంధించి నమోదైన కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు మంగళవారం విచారణ జరిపింది. 2011 అక్టోబర్ 15న ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగంగా సికింద్రాబాద్‌లో రైల్‌రోకో చేపట్టారు. ఆ సమయంలో కేసు నమోదు చేసి పలువురిని అరెస్ట్ చేశారు. ఈ కేసు ప్రస్తుతం ప్రజాప్రతినిధుల కోర్టులో పెండింగ్‌లో ఉంది. కేసీఆర్ పిలుపు మేరకే రైల్‌రోకో చేపట్టారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలిపారు. అయితే రైల్‌రోకో జరిగిన సమయంలో అక్కడ కేసీఆర్ లేరని ఆయన తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు (మిగతా 2లో)

# నేడు లోక్‌సభ ముందుకు వక్ఫ్ బిల్లు




* తొలుత చర్చ.. అనంతరం ఓటింగ్
* గురువారం రాజ్యసభకు బిల్లు
* పార్టీ ఎంపీలకు విప్ జారీ చేసిన అధికార, విపక్షాలు
* ఐక్యంగా అడ్డుకోవాలని ఇండియా కూటమి నిర్ణయం

వివాదాస్పద వక్ఫ్ (సవరణ) బిల్లుపై బుధవారం లోక్‌సభలో వాడీవేడీ చర్చ జరగనుంది. ఈ బిల్లును ఆమోదింపజేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం పట్టుదలతో ఉండగా విపక్షాలన్నీ వ్యతిరేకిస్తున్నాయి. చర్చ అనంతరం బిల్లు ఆమోదం కోసం ఓటింగ్ జరగనుంది. దీంతో భాజపా నేతృత్వంలోని ఎన్డీయే పక్షాలు, ప్రతిపక్ష ఇండియా కూటమిలోని ప్రధాన పార్టీలు తమ ఎంపీలు అందరికీ విప్ జారీ చేశాయి. వక్ఫ్ బిల్లుపై పార్టీ వైఖరికి కట్టుబడి ఉండాలని సూచించాయి. లోక్‌సభ ఆమోదం తర్వాత బిల్లు గురువారం రాజ్యసభకు వెళ్లనుంది. ఈ బిల్లుపై చర్చకు ఎగువసభలో 8 గంటల సమయాన్ని కేటాయించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన మంగళవారం జరిగిన సభా కార్యకలాపాల సలహా కమిటీ (బీఏసీ) భేటీలో ప్రధాన పార్టీల నేతలు పాల్గొన్నారు. వక్ఫ్ (సవరణ) బిల్లుపై చర్చకు 8 గంటలు కేటాయిస్తానని సభాపతి తెలుపగా విపక్షాలు 12 గంటల సమయం కోరాయి. ఈ బిల్లు రాజ్యాంగ వ్యతిరేకమే కాకుండా ముస్లింల ప్రయోజనాలకూ విఘాతమంటూ విపక్షాలు గట్టిగా (మిగతా 4లో)

# ఐదు రోజులు వర్షాలు



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో రాగల ఐదురోజులపాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. భూమి ఉపరితలం వేడెక్కడంతోపాటు ద్రోణి ప్రభావంవల్ల తెలంగాణలో ఐదు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని (మిగతా 2లో)



* హెచ్సీయూ నుంచి అంగుళం కూడా తీసుకోవడం లేదు
* ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్బాబు, పొంగులేటి

# ఆ 400 ఎకరాలు ప్రజల ఆస్తి

భూ బదలాయింపు పంచనామా పత్రాన్ని చూపుతున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. చిత్రంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్బాబు

హైదరాబాద్: ''రంగారెడ్డి జిల్లా కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిపై వివాదం వెనుక గత పాలకుల దుష్ప్రచారం ఉంది. ఆ భూమి ప్రజలకు చెందిన రూ.వేల కోట్ల విలువైన ఆస్తి. దానిపై యాజమాన్య హక్కులను సాధించిన ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తూ విద్యార్థులను (మిగతా 2లో)

# శ్రీరామ పట్టాభిషేకం



తిరుమల: శ్రీవారి ఆలయంలో ఏప్రిల్ 6వ తేదీన శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నామని టీటీడీ అధికారులు వివరించారు. ఆదివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు రంగనాయకుల మండపంలో సీతాలక్ష్మణ సమేత హనుమంతుల (మిగతా 2లో)

## కబ్జాల భాగోతం అవాస్తవం

ఎస్ఎన్‌రెడ్డి స్పష్టం



కుత్బుల్లాపూర్, నేడు న్యూస్: కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని గాజులరామారం, కైసర్‌నగర్ సర్వే నెం 342లోని ప్రభుత్వ భూముల కబ్జాల విషయంలో వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదని ఎస్ఎన్‌రెడ్డి స్పష్టం చేశారు. పట్టపగలే అక్రమ నిర్మాణాలు చేయడుతూ లక్షలు, కోట్లు దండుకుంటున్నట్లు వచ్చిన ఆరోపణల్లోనూ నిజం లేదని తేల్చిచెప్పారు. జగద్గిరిగుట్టలో కబ్జాలకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణల్లో ఎటువంటి ఆధారాలు లేవని.. కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్నారని ఎస్ఎన్‌రెడ్డి వాపోయారు.

## 6 నక్సల్స్ జిల్లాలు

(మొదటిపేజీ తరువాయి)ప్రభావిత జిల్లాలు 12 ఉన్నాయి. అధికారిక రికార్డుల ప్రకారం.. 2015లో ఇవి 35 ఉండగా..2018 నాటికి 30కి తగ్గాయి. 2021నాటికి 25కు వచ్చాయి. తాజాగా వాటి సంఖ్య 6కు చేరింది. మరోవైపు రాష్ట్రంలో నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించేందుకు అమిత్ షా ఈ నెల 4, 5 తేదీల్లో ఛత్తీస్‌గఢ్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న నక్స ల్ వ్యతిరేక ఆపరేషన్ కార్యకలాపాలను సమీక్షించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అనంతరం షా ఏప్రిల్ 7, 8 తేదీల్లో జమ్ముకశ్మీర్‌లో కూడా పర్యటించే అవకాశం ఉన్నట్లు సదరు వర్గాలను ఊటంకిస్తూ పీ టీఐ నివేదించింది.

## ఆగని మృత్యుఘోష

(మొదటిపేజీ తరువాయి)అంతర్యుద్ధాలతో మగ్గిపోతున్న మయన్మార్‌పై గత శుక్రవారం సంభవించిన భూకంపం తీవ్ర ప్రభావాన్ని చూపించింది. భారీగా ప్రాణ, ఆస్తి నష్టానికి కారణమైంది. కొన్ని ప్రభావిత ప్రాంతాలకు సహాయక బృందాలు చేరుకోవడం కూడా కష్టంగా ఉంది. దాంతో శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటికి తీసుకురావడం ఆలస్యమవుతోంది. మాండలే వీధుల్లో మృతదేహాలు కుళ్లిపోతుండటంతో దుర్గంధం వెలువడుతోంది. మండుటెండలో ఉత్త చేతులతో, చిన్నచిన్న పారలతో శిథిలాలను తొలగిస్తూ ఎవరైనా ప్రాణాలతో ఉన్నారేమో తెలుసుకునేందుకు స్థానిక ప్రజలు ప్రయత్నిస్తున్నారు. మాండలే ప్రాంతంలోనే ఓ ప్రీస్కూల్ కూలిపోవడంతో 50 మంది చిన్నారులు, ఇద్దరు టీచర్లు చనిపోయారని ఐరాస సిబ్బంది వెల్లడించారు. వివిధ దేశాల నుంచి వస్తోన్న సహాయక బృందాలు భూకంప ప్రాంతాలకు వెళ్లేందుకు ఆయా చోట్ల ప్రభుత్వ, తిరుగుబాటు దళాల మధ్య జరుగుతోన్న ఘర్షణలు అవరోధంగా మారాయి. ఈ పరిణామాల మధ్య మృతుల సంఖ్య ఎంతకు చేరుతుందోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రభావిత ప్రాంతాల్లో ఆహారం, నీరు, షెల్టర్ తక్షణమే అందాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని సహాయక చర్యల్లో పాల్గొంటున్న బృందాలు పిలుపునిస్తున్నాయి.

## భారత్ 100%

(మొదటిపేజీ తరువాయి) స్పందించింది. ఈ మేరకు వైట్‌హౌస్ మీడియా కార్యదర్శి కరోలిన్ లీవిట్ మాట్లాడుతూ.. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులపై భారత్ 100 శాతం సుంకాలు విధిస్తున్నట్లు తెలిపారు. భారత్ మాత్రమే కాకుండా ఇతర దేశాలు కూడా తమ ఉత్పత్తులపై అధిక సుంకాలను విధిస్తూ.. అన్యాయమైన వాణిజ్య పద్ధతులను అనుసరిస్తున్నాయని వ్యాఖ్యానించారు. దీని వల్ల తమ ఉత్పత్తులను ఎగుమతి చేయడం కష్టతరమవుతోందని అన్నారు. ఇప్పుడు ప్రతీకారం తీర్చుకునే సమయం వచ్చిందని.. అధ్యక్షుడు చారిత్రాత్మక మార్పులు చేయబోతున్నారని వ్యాఖ్యానించారు.పలు దేశాలు అన్యాయమైన వాణిజ్య పద్ధతులను అనుసరిస్తున్నాయి. అమెరికా పాల ఉత్పత్తులపై యూరోపియన్ యూనియన్ 50 శాతం సుంకాలు విధిస్తోంది. అమెరికా బియ్యంపై జపాన్ 700 శాతం సుకం వసూలు చేస్తోంది. యూఎస్ బటర్, చీజ్‌పై కెనడా 300 శాతం, వ్యవసాయ ఉత్పత్తులపై భారత్ 100 శాతం టారిఫ్‌లు విధిస్తున్నాయి. వీటి వల్ల మా ఉత్పత్తులను ఆయా మార్కెట్లకు ఎగుమతి చేయడం కష్టతరంగా మారుతోంది. ఈ కారణంగా అమెరికన్ల వ్యాపారాలు కూడా తీవ్రంగా దెబ్బతింటున్నాయి. అందుకే ఆయా దేశాలపై ప్రతీకార సుంకాలు విధించేందుకు ఇదే సరైన సమయం. అధ్యక్షుడు చారిత్రాత్మక మార్పులు చేయబోతున్నారు' అని కరోలిన్ లీవిట్ వెల్లడించారు.

## రైల్‌రోకో కేసు కొట్టివేయండి

(మొదటిపేజీ తరువాయి) విన్న న్యాయస్థానం ఘటన గురించి పోలీసులకు ఫిర్యాదు చేసిన వ్యక్తికి నోటీసులివ్వాలని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

## విధ్వంసమే నినాదం

(మొదటిపేజీ తరువాయి)నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కంచ గచ్చిబౌలి భూములను పరిరక్షించాలంటూ పెద్ద ఎత్తున విద్యార్థులు ఆందోళనకు దిగారు. హెచ్‌సీయూ మెయిన్ గేట్ వద్దకు చేరుకుని నిరసన తెలిపారు. యూనివర్సిటీ లోపలికి వెళ్లేందుకు బీజేవైఎం, ఏబీవీపీ, వామపక్షాల నేతలు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. దాంతో రేవంత్‌రెడ్డి సర్కారుపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఐదు రోజులు వర్షాలు

(మొదటిపేజీ తరువాయి)ప్రకటించింది. అదేవిధంగా బుధవారం నుంచి రెండు రోజులపాటు ఉత్తర, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వర్షం కురుస్తుందని హైదరాబాద్ వాతావ రణ శాఖ పేర్కొంది. వర్షాల కారణంగా రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం.

## శ్రీరామ పట్టాభిషేకం

(మొదటిపేజీ తరువాయి)వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అర్చకులు రంగనాయక మండపంలో, వేదమంత్రోచ్ఛరణల నడుమ అభిషేకం కార్యక్రమం ఉంటుందని వెల్లడించారు. సా యంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు హనుమంత వాహనసేవ , రాత్రి 9 నుంచి 10 గంటల వరకు నడుమ బంగారువాకిలి చెంత శ్రీరామనవమి ఆస్థానాన్ని వేడుకగా నిర్వహించనున్నామని వివరించారు. ఏప్రిల్ 7న శ్రీరామ పట్టాభిషేకాన్ని రాత్రి 8 నుంచి 9 గంటల నడుమ బంగారువాకిలి చెంత ఆలయ అర్చకులు శ్రీరామ పట్టాభిషేక ఆస్థానాన్ని నిర్వహిస్తారని వెల్లడించారు.

# రజతోత్సవ మహాసభ

**వరంగల్‌లో ఏప్రిల్ 27న**
**10 లక్షల మందితో నిర్వహణ**
**మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్**

హైదరాబాద్: ఏప్రిల్ 27న కనీవినీ ఎరుగని విధంగా రజతోత్సవ మహాసభను నిర్వహిస్తామని భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ తెలిపారు. మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య నాయకులకే బీఆర్ఎస్ బాస్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సభ నిర్వహణకు సంబంధించి వాళ్లతో మాట్లాడారు. 10 లక్షల మంది తరలిరానున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు అవసరమైన సలహాలు, సూచనలు చేశారు కేసీఆర్. ఎండాకాలం కావడంతో రజతోత్సవ సభకు హాజరయ్యే వాళ్లకు చిన్నపాటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు అధినేత. అందుకోసం.. 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు, 10 లక్షల నీళ్ల బాటిళ్లు అందుబాటులో ఉంచాలని నాయకులతో కేసీఆర్ చెప్పారు. ఈ సమావేశంలో కేటీఆర్‌తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ నేతలు మధుసుదనాచారి, పెద్దిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



154 ఎకరాల్లో ప్రాంగణం...

తెలంగాణలోని అన్ని ప్రాంతాలను కలిపే జాతీయ రహదారి 563, 763కు జంక్షన్‌గా ఉండే.. ఎల్కతుర్తిని సభా కేంద్రంగా ఎంచుకున్నారు బీఆర్ఎస్ అధినేత. కేసీఆర్, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాల మేరకు అక్కడ 1,213 ఎకరాలను చదును చేశారు. ఇందులో 154 ఎకరాల్లో రజతోత్సవ మహాసభ ప్రాంగణం ఉండనుంది. అంతేకాదు పార్కింగ్ కోసం ఏకంగా 1,059 ఎకరాలు కేటాయించనున్నారు. 50 వేల వాహనాలను నిలిపేందుకు వీలుగా పార్కింగ్ ఏర్పాట్లు చేయనున్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్రంలోని సెంటిమెంట్‌గా ఉంటున్న వరంగల్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ సభను లక్షలాది మందితో వరంగల్‌లో ఏప్రిల్ 27న నిర్వహించాలని పార్టీ అధినేత కేసీఆర్ ఈనెల 7న నిర్ణయించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఎలుకతుర్తిలో సభా స్థలాన్ని పలువురు నాయకులు పరిశీలించారు. ఈ సభా వేదిక కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలను కేసీఆర్ ఎండగట్టనున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి తరలిరానున్న బీఆర్ఎస్ శ్రేణుల్లో కొండంత ఆత్మవిశ్వాసం నింపనున్నారు గులాబీ బాస్.

# ఆ 400 ఎకరాలు ప్రజల ఆస్తి

(మొదటిపేజీ తరువాయి)

రెచ్చగొడుతున్నారు. వర్సిటీ భూములను ప్రభుత్వం గుంజుకుంటోందని అవాస్తవాలను ప్రచారం చేస్తుండటాన్ని ఖండిస్తున్నాం'' అని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్బాబు పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మ ణ్, రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, పీసీసీఎఫ్ డోబ్రియాల్ తదితరులతో కలిసి మంగళవారం సచివాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. వాస్తవాలేంటో రాష్ట్రానికి, దేశానికి తెలియజేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు.

**గత భారాస ప్రభుత్వం భూములపై గట్టిగా కొట్లాడలేదు: భట్టివిక్రమార్క**

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం(హెచ్సీయూ) భూములను ప్రభుత్వం లాక్కుని అమ్ముకునే ప్రయత్నాలు చేస్తోందని కొన్ని పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క విమర్శించారు. ''2004లో ఉమ్మడి ఏపీలో అప్పటి తెదేపా ప్రభుత్వం వర్సిటీ నుంచి 400 ఎకరాలు తీసుకుని ఐఎంజీ భారత స్పోర్ట్స్ అనే ప్రైవేటు సంస్థకు ఇచ్చింది. ఆ భూమికి బదులు 397 ఎకరాలను విశ్వవిద్యాలయానికి బదలాయించింది. తీసుకున్న భూమికి బదులు వేరే భూమి ఇస్తున్నట్లు ప్రభుత్వానికి, విశ్వవిద్యాలయ అధికారులకు మధ్య ఒప్పందం, పంచనామా కూడా పూర్తయింది. 400 ఎకరాలు బిల్లీరావు అనే వ్యక్తికి చెందిన సంస్థకు పోయాయి. ఆ తర్వాత 2006లో భూకేటాయింపును కాంగ్రెస్



ప్రభుత్వం రద్దు చేసింది. దీన్ని సవాలు చేస్తూ ఆ సంస్థ హైకోర్టులో రిట్ పిటిషన్ వేసింది. 2014 నుంచి 2023 వరకు తెలంగాణలో భారాస అధికారంలో ఉన్నా కేసుపై గట్టిగా కొట్లాడకపోగా గాలికి వదిలేసింది. రూ.వేల కోట్ల విలువైన భూమి వ్యవహారంపై సీఎం రేవంత్రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గం గట్టి నిర్ణయం తీసుకుంది. కోర్టులో కొట్లాడి హక్కులు సాధించుకున్నాం. ఈ భూములను అభివృద్ధి చేసి సాఫ్ట్వేర్ ఉద్యోగాల కల్పనకు వినియోగమయ్యేలా ప్రభుత్వం చూస్తుంది తప్ప వేరే ఆలోచన లేదు'' అని ఆయన స్పష్టం చేశారు.

**మష్రూమ్ రాక్స్, పీకాక్ లేక్లను కాపాడతాం: శ్రీధర్బాబు**

కొంతమంది వ్యక్తులు, కొన్ని పార్టీలతో సంబంధం ఉన్న సంఘాలు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నాయని మంత్రి శ్రీధర్బాబు అన్నారు. ''వారం రోజుల క్రితం హెచ్సీయూ వీసీ, రిజిస్ట్రార్తో సంప్రదింపులు జరిపాం. విశ్వవిద్యాలయానికి చెందిన భూమి ఒక్క ఎకరం కూడా రికార్డుల్లో లేదని, వర్సిటీ భూమి దానికే ఉండాలని స్పష్టం చేశాం. పాలకమండలి సమావేశంలో చర్చించి వస్తే.. భూములపై చట్టబద్ధమైన హక్కులు కల్పిస్తామని తెలిపాం. ప్రభుత్వ భూముల్లో ఉన్న రాక్ ఫౌండేషన్, మష్రూమ్ రాక్స్, పీకాక్ లేక్లను కాపాడాలని ప్రభుత్వం నిర్ణయించింది. వాటిని విద్యార్థులు, వర్సిటీ సందర్శించి.. వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటుంది. ప్రజల ఆస్తులను కాపాడాలని, ప్రజా సంక్షేమం కోసం కృషి చేయాలని సీఎం నిర్ణయం తీసుకున్నారు. మేం చేపడుతున్న అభివృద్ధి పనులను ఎలా అడ్డుకోవాలా అని కొందరు ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడవద్దని భారాస, భాజపాలకు చెందిన మిత్రులను కోరుతున్నాం. యూనివర్సిటీ పరిధిలోని భూములను స్పష్టంగా గుర్తించి హక్కులను జారీ చేయాలని మా ప్రభుత్వం ఆలోచన చేస్తోంది'' అని శ్రీధర్బాబు తెలిపారు.

**భాజపా, భారాసల ఫెవికాల్ బంధం బయటపడింది: పొంగులేటి**

గత ప్రభుత్వంలోని పెద్దలు 400 ఎకరాలను మింగకుండా చూడటం తప్పా అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. ''గత ప్రభుత్వానికి పదేళ్ల కాలంలో ఏనాడైనా యూనివర్సిటీ పేరున భూములను రిజిస్టర్ చేయాలన్న ఆలోచన వచ్చిందా? ఆ భూములపై విశ్వవిద్యాలయానికి హక్కులు లేవని కోర్టు స్పష్టంగా చెప్పింది. అయినప్పటికీ వర్సిటీకి ఎంత భూమి ఉన్నా ఒక్క అంగుళం కూడా పోకుండా పట్టా ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశాలిచ్చారు. అయితే, విద్యార్థుల ముసుగులో కొందరు అరాచకం చేస్తున్నారు. ఈ వ్యవహారంలో భాజపా, భారాసల మధ్య ఉన్న ఫెవికాల్ బంధం బయటపడింది. గత ప్రభుత్వ పెద్దలు రెచ్చగొట్టి.. పేమెంట్ బృందాలను యూనివర్సిటీలోకి ఆందోళన చేసేందుకు పంపుతున్నారు. ఇలాంటివాటిని ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. భూమిని కాపాడాలన్న ఆలోచనే గత ప్రభుత్వ పెద్దలు చేయలేదు. వారికి సంబంధించిన వ్యవస్థలకు ఆ భూమి చెందేలా నాటి పెద్దలు సహకరించారన్నది నిజం. పర్యావరణానికి నష్టం కలుగుతుందని ఇప్పుడు చెబుతున్నవారు అప్పట్లో భారీ భవనాలకు ఎలా అనుమతులు ఇచ్చారు? టీఎన్జీవోల పేరుతో గత ప్రభుత్వంలో పనిచేసిన ఓ మాజీ మంత్రి 20 ఎకరాలు కబ్జాకు ప్రయత్నం చేస్తే మా ప్రభుత్వం అడ్డుకుంది'' అని పొంగులేటి పేర్కొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం గడువు పొడిగింపు

* యువత సద్వినియోగం చేసుకోవాలి...
* పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విజ్ఞప్తి...

భద్రాద్రి బ్యూరో నేడు ప్రతినిధి; రాజీవ్ యువ వికాసం పథకం గడువును ఈ నెల 5 నుండి 14 వ తేదీ వరకు పొడిగింపు,తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు ఈబీసీ ,ఈడబ్ల్యూఎస్, వర్గాల యువతకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం ద్వారా అర్హులైన వారికి రూ. 50,000 నుండి రూ. 4,00,000 వరకు ఋణం లభిస్తుంది. సబ్సిడీ శాతం ఎంచుకున్న పథకంపై



ఆధారపడి ఉంటుంది. ఈ పథకం ద్వారా రూ. 50,000 వరకు 100% సబ్సిడీ, రూ. 50,0011,00,000 వరకు 90% సబ్సిడీ, రూ. 1,00,0012,00,000 వరకు 80% సబ్సిడీ, రూ. 2,00,0014,00,000 వరకు బలహీన వర్గాలకు 70%, ఇతరులకు 90% సబ్సిడీ కల్పిస్తారు. గ్రామీణ ప్రాంతాల వారికి వార్షిక ఆదాయం రూ. 1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి రూ. 2 లక్షలు మించకూడదు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రం తప్పనిసరి. అర్హత కలిగిన యువతీ యువకులు ఓబీఎంఎంఎస్ https://tgobmmsnew.cgg.gov.in పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు.

## పేదలకు సన్నబియ్యం పథకం చరిత్రాత్మక నిర్ణయం ఎమ్మెల్యే గాంధీ



కూకట్ పల్లి,నేడున్యూస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా చేపట్టిన సన్నబియ్యం పథకంలో భాగంగా కూకట్పల్లి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ కాలనీ, దీనబంధు కాలనీ,లో పేదవారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందజేసే కార్యక్రమాన్ని బాలానగర్ ASO కళ్యాణ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయం తో ప్రతి పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగినది అని,రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందచేయడం జరుగుతుంది అని. అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుంది.ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అని ,ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం. పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగినది అని గాంధీ తెలియచేశారు.

తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా లబ్ధిదారులకు ఉగాది పర్వదినం నుండి ప్రారంభించడం జరిగినది అని, ప్రభుత్వం రేషన్ దుకాణం ద్వారా పంపిణీ చేస్తున్న ఫోర్టీ ఫైడ్ బియ్యం లో ఐరన్ ,విటమిన్ బీ12, మరియు ఫోలిక్ ఆసిడ్ లు ఉన్నవి అని, ఇవి స్త్రీలకు, గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు మరియు అందరికి ఆరోగ్యపరంగా మంచి పోషకాలు లభిస్తాయి. కావున ఫోర్టీ ఫైడ్ సన్న బియ్యం అందరూ తినండి ఆరోగ్యంగా ఉండండి అని గాంధీ తెలియచేసారు.పేదలు దొడ్డు బియ్యం తినలేరు. పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు, దళారులు సైక్లింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించడం జరిగినది అని. ఈ గడ్డ మీద నుంచి ప్రారంభించిన పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అండగా ఉండటం జరుగుతుంది అని గాంధీ తెలియచేసారు.అర్హులైన నిజమైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందచేస్తాం అని , రేషన్ కార్డుల పంపిణీ అనేది నిరంతరం ప్రక్రియ అని, రేషన్ బియ్యం అవసరం లేని వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మానవతా దృక్పథంతో తిరిగి ఇస్తే నాలుగు పేద కుటుంబాలకు అండగా నిలిచే వారు అవుతారు అని , రేషన్ బియ్యం దుర్వినియోగం కాకుండా నిజమైన లబ్ధిదారులకు అందేలా చూడలని గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి,గణేష్ ముదిరాజ్, నాయి నేనీ చంద్రకాంత్ రావు, రాజు యాదవ్, హరినాథ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎల్లం నాయుడు,సుహాస్, సుధాకర్,చంద్రమోహన్ సాగర్, ఎర్ర లక్ష్మ య్య,నర్సయ్య,లింగయ్య ,తిరుపతి, నరేష్ కాలనీ వాసులు ,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నవ నాథ సిద్దేశ్వరుని కుటుంబ సమేతంగా దర్శించుకున్న తుల ఉమ

ఉగాది నూతన సంవత్సర తొలి సోమవారం రోజున కరీంనగర్ మాజీ జడ్పీ చైర్పర్సన్ & టిఆర్ఎస్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి తుల ఉమా గారు ఆర్మూర్ సిద్ధుల గుట్ట పై నవ నాథ సిద్దేశ్వరున్ని కుటుంబ సమేతంగా దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు నూతన సంవత్సరములో అందరు సుఖ సంతోషాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరానని వారు తెలిపారు. వారితో పాటు సింగర్ మంథని ముత్యం దంపతులు పాల్గొన్నారు.



## ఆరోగ్య పాఠశాల బృందానికి సన్మానం



అదిలాబాద్ నేడు న్యూస్ ఆరోగ్య పాఠశాల ప్రత్యేక కార్యక్రమానికి ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయి స్కోచ్ అవార్డ్ దక్కి నందుకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆనందం వ్యక్తం చేస్తూ ఆరోగ్య పాఠశాల బృందాన్ని సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య పాఠశాల కార్యక్రమానికి అవార్డు వచ్చేలా పనిచేసిన డి ఈ ఓ ప్రణీత ఆరోగ్య పాఠశాల జిల్లా సంధాన కర్త అజయ్ జిల్లా వైద్యాధికారి నరేంద్ర రాథోడ్ డాక్టర్ వంశీ డాక్టర్ శ్రీధర్ , అదేవిధంగా మిల్కా జిల్లా సంక్షేమ అధికారి అంతే కాకుండా రిసోర్స్ పర్సన్ గా పనిచేసిన ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు శ్రీ పోరెడ్డి అశోక్ ప్రత్యూష సత్యనారాయణ పోచ రెడ్డి సిల్వేరి రాములు వేణు, ప్రతాప్, రాహుల్ రాథోడ్‌లను గౌరవ కలెక్టర్ గారు సన్మానం చేశారు. ఇంతే ఉత్సాహంతో ఆరోగ్య పాఠశాల కార్యక్రమాన్ని 2025 26 విద్యా సంవత్సరంలో జూలై మాసం నుండి డిసెంబర్ వరకు కూడా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు దానికై తగు చర్యలు చేపట్టాల్సిందిగా అందరినీ కోరారు.

## ఢిల్లీ బాట పట్టిన జిల్లా కాంగ్రెస్ నేతలు

* బీసీ పోరు గర్జనకు కాంగ్రెస్‌నేతలు



మేడ్చల్,నేడున్యూస్ బీసీ పోరు గర్జన కోసం మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ నేతలు ఢిల్లీ బాట పట్టారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర శాసనసభ తీర్మానం చేసిన బిల్లును పార్లమెంటులో ఆమోదించడంతోపాటు మరికొన్ని డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈనెల 2 న బీసీ సంక్షేమ సంఘాలు ఢిల్లీలోని జంతర్ మంతర్ లో బీసీల పోరుగర్జన ను నిర్వహించనుంది. ఈ పూరిగర్జనలో పాల్గొనేందుకు మేడ్చల్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేతలు ఢిల్లీ బాట పట్టారు. మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహులు యాదవ్ తో పాటు రేగు రాజు, గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ సాయి పేట శ్రీనివాస్, చిలక రాజు, రామన్న గారి రఘు, శ్రీకాంత్ గౌడ్ శంకర్ గౌడ్ తదితరులు ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

# నిరుపేదలు కడుపునిండా అన్నం తినాలనేదే ప్రభుత్వ లక్ష్యం

- రేషన్ డీలర్లు ప్రజలకు ఇబ్బందులు లేకుండా సన్న బియ్యం పంపిణీ చేయాలి.
- అతి త్వరలో కొత్త రేషన్ కార్డులు.
- రాజీవ్ యువ వికాసం పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి..
- అత్యంత నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు .
- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..



భద్రాద్రి బ్యూరో నేడు న్యూస్; భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని 9వ నెంబర్ రేషన్ షాప్ నందు తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం చేపట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి స్వయంగా లబ్ధిదారులకు బియ్యం అందజేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుపేదలు మధ్య తరగతి కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డు ద్వారా రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాదినాడు ప్రారంభించడం చాలా ఆనందంగా ఉంది అని ఎమ్మెల్యే పాయం సంతోషం వ్యక్తం చేశారు. గతంలో పనిచేసిన ప్రభుత్వాలు నిరుపేదలకు తినేందుకు ఉపయోగపడని బియ్యాన్ని అందించడంతో ప్రజలు రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్లో అమ్ముకున్న పరిస్థితుల నుంచి ఈనాడు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని అందించడం సంతోషకరమని ఎమ్మెల్యే పాయం అన్నారు. రేషన్ డీలర్లు పకడ్బందీగా ఎటువంటి అవకతవకులకు తావు లేకుండా సన్నబియ్యాన్ని ప్రజలకు అందించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి 13 నెలల కాలంలోనే అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని అందులో భాగంగా 200 యూనిట్లు వరకు ఉచిత కరెంటు, 500 కి గ్యాస్ సిలిండర్, రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రాజీవ్ యువ వికాసం, పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఆర్థికంగా 50వేల రూపాయల నుండి 4 లక్షల వరకు సబ్సిడీతో కూడిన రుణాలను వారికి అందించి సొంతంగా వారి కాళ్లపై నిలబడేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే పాయం అన్నారు. అదేవిధంగా సంవత్సర కాలంలోనే వివిధ శాఖల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను నిరుద్యోగ యువతకు పటిష్టంగా టీజీపీఎస్ ద్వారా ప్రక్షాళన చేసి 60000 ఉద్యోగాలను నిరుద్యోగులకు అందించి వారి జీవితాల్లో వెలుగు నింపిందని ఎమ్మెల్యే పాయం అన్నారు. అంతేకాకుండా భవిష్యత్తులో అనేక ప్రభుత్వ ఉద్యోగ కాళీలను భర్తీ చేసి నిరుద్యోగ యువతకు వారి జీవితాల్లో స్థిరపడేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. నిరుద్యోగ యువత ధైర్యంగా చక్కగా చదువుకొని భవిష్యత్తులో స్థిరపడి తల్లిదండ్రులకు, సమాజానికి సేవ చేయాలని ఎమ్మెల్యే పాయ ఆకాంక్షించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖునే జీతాలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. వృద్ధాప్య పెన్షన్లు, ఏజెన్సీ నియోజకవర్గం అయిన పినపాకలో తారు రోడ్లు, లింకు రోడ్ల, సిసి రోడ్లు,హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మాణం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చొరవతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పాయం అన్నారు. అతి త్వరలోనే నిరుపేదలకు రేషన్ కార్డులకు దరఖాస్తు చేసిన వారికి డిజిటల్ కార్డులను పంపిణీ చేయనుందని ఆ కార్డుల ద్వారా రాష్ట్రంలో ఎక్కడ ఉన్న రేషన్ తీసుకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని రైతు సుభిక్షంగా ఉండాలని 2 లక్షల వరకు రైతు రుణమాఫీతో పాటు, సకాలంలో ఎరువులు, విత్తనాలు, సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు, అందుబాటులో ఉంచుతుందని ఎమ్మెల్యే పాయం అన్నారు. మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సకల సౌకర్యాలతో స్పెషాలిటీ డాక్టర్లను అందుబాటులో ఉంచామని ప్రజలు మణుగూరు ఏరియా ఆసుపత్రిని సందర్శించి సేవలను వాడుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంతమైన కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల, పినపాక, అశ్వాపురం మండలంలో ఉన్న హై లెవెల్ బ్రిడ్జిలను అతి త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు రహదారి కష్టాలను తీర్చి సౌకర్యాలను మెరుగుపరిచి వారికి అందుబాటులకు తేనున్నట్టు ఎమ్మెల్యే పాయం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమం, రక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం దృఢ సంకల్పంతో పనిచేస్తుందని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మంత్రులైన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, భట్టి విక్రమార్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమానికి మణుగూరు ఎమ్మార్వో రాఘవ రెడ్డి , మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి ,టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

* సాకరబోయిన మల్లేష్ ముదిరాజ్

మేడ్చల్ నేడు న్యూస్ మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో సుతారిగూడ గ్రామం లో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సాకరబోయిన మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం పేదలకు ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడవెల్లి మాజీ సర్పంచ్ గడసల సురేందర్ ముదిరాజు వినోద్ గౌడు, చింతల పెంటయ్య, నిస్సార్ హుస్సేన్ , జనార్ధన్, చిల్ల ధనుష్, ప్రభాకర్, చిట్టి బాబు, కంసాని రాజు, తదితరులు పాల్గొన్నారు.

## 3న ఎక్సైజ్ కార్యాలయంలో వేలంపాట

* ఎక్సైజ్ సీఐ నవనీత వెల్లడి



మేడ్చల్ నేడే న్యూస్;వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలకు ఈ నెల 3 న సాయంత్రం 4 గంటలకు వేలం పాటను నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ ఎక్సైజ్ సీఐ ఎం నవనీత తెలిపారు. 6 వాహనాలకు మేడ్చల్ ఎక్సైజ్ కార్యాలయంలో వేలంపాటను నిర్వహిస్తామని ఎక్సైజ్ సీఐ తెలిపారు. ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర సమాచారం కోసం ఎక్సైజ్ సీఐ నవనీత, ఎస్ఐలు రాఘవేశ్వరరావు, వెంకట్ రెడ్డిలను సంప్రదించాలని సీఐ తెలిపారు.

## ఆన్ లైన్ డెలివరీ చేసే ఉద్యోగులకు అండగా నిలిచిన వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి నేడు న్యూస్ రెప్పపాటు సమయంలో (క్షణాల్లో) మనకు నిత్య అవసర వస్తువులను, మన అవసరానికి అందించే ప్రముఖ కంపెనీ బిలింక్ ఇట్ లో పనిచేస్తూ ఆన్ లైన్ డెలివరీ చూస్తున్నా 100 మంది డెలివరీ బాయ్స్ లలో కొందరిని రోజువారి ఇన్సెంటివ్ ను పెంచు మన్నందుకు, అవగాహన మరియు సమాచార లోపం వల్ల ఇద్దరి మధ్య విభేదాలు వచ్చి సుమారు 30 మంది డెలివరీ బాయ్స్ ను గత వారం కిందట కంపెనీలో నుంచి తొలగించి, మళ్లీ పనిలోకి తీసుకోలేము అని దృఢంగా చెప్పింది. వారం నుంచి రోజువారి వేత్తనం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న డెలివరీ బాయ్స్ వడ్డేపల్లి రాజేశ్వరరావు ని ఆశ్రయించగా, వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రముఖ కంపెనీ యొక్క యాజమాన్యాన్ని పిలిపించి ఇద్దరితో మాట్లాడి ఇరువురి మధ్య సయోధ్య కుదిరించారు. దూర ప్రాంతాల నుండి పొట్టచేత పట్టుకుని వచ్చినటువంటి గ్రామీణ యువతకు కంపెనీలో మళ్లీ అవకాశం కల్పించి,న్యాయం చేసి వారిని ఆదుకోవాలని తెలియజేశారు, రాజేశ్వరరావు చెప్పడంతో కంపెనీ నుంచి తొలగించిన వారిని మళ్లీ విధుల్లోకి తీసుకుంటామని సదరు యాజమాన్యం వారు రాజేశ్వరరావు కి హామీ ఇచ్చారు. క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు చాలా ప్రమాదకరమని, క్రమం తప్పకుండా పనిచేసుకుంటూ యాజమాన్యంతో మంచిగా ఉండాలని డెలివరీ బాయ్స్ కు రాజేశ్వరరావు సూచించారు.

## విధినిర్వహణనే కర్తవ్యంగా విశిష్ట సేవలు అందించిన డాక్టర్ ప్రసాద్



ఘట్ కేసర్, నేడు న్యూస్: విధి నిర్వహణనే కర్తవ్యంగా ప్రజలకు విశిష్ట సేవలు అందించి ఉత్తమ వైద్యుడిగా పేరు ప్రఖ్యాతులు గాంచిన డాక్టర్ ప్రసాద్ సేవలు మరువలేనివని మేడ్చల్మల్కాజిగిరి ప్రభుత్వ దవాఖాన సూపరిండెంట్ డాక్టర్ అనురాధ తెలిపారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ పరిధి ఎన్ ఫ్ సీ నగర్ లోని ఎస్ ఎల్ ఎన్ కన్వెన్షన్ లో ఘట్ కేసర్ ప్రభుత్వ దవాఖాన సివిల్ సర్జన్, గైనకాలజిస్ట్ డాక్టర్ పి ప్రసాద్ పదవి విరమణ సందర్భంగా మంగళవారం సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, ఆయా శాఖల అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఘట్ కేసర్ ప్రభుత్వ దవాఖానలో సుపరిండెంట్ గా విధులు నిర్వహించి ప్రజలకు ఎనలేని వైద్య సేవలు అందించినట్లు పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై వారి ఆరోగ్య సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించిన డాక్టర్ ప్రసాద్ సేవలు మరువలేని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ దవాఖాన ఆర్ ఎం ఓ సంగీత్, డాక్టర్ కోట్యా నాయక్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఘట్ కేసర్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మురళి పావని జంగయ్య యాదవ్, పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, నాయకులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం



మేడ్చల్ నేడు న్యూస్;తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని గుండ్ల పోచంపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మారేపల్లి రాజకుమారి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చొరవతోనే రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో బాసు రేగడిలోని చౌకధారుల షాపుల్లో సన్న బియ్యం పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మారపల్లి రాజకుమారి మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం అని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే సన్న బియ్యం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఫిలిప్స్ కాంగ్రెస్ నేత మారేపల్లి సుధాకర్, మహిళ కాంగ్రెస్ నేత కోమలత తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ లో..

మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23 వ వార్డు లోని 18, 21, 23 రేషన్ షాపులలో సన్న బియ్యం పథకాన్ని మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపన్నులతో సమానంగా పేదలు సన్న బియ్యం తినాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం హర్షనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ షాప్ డీలర్లు వారాల అనిల్, బోలో గిరి రామకృష్ణ చారి, కనకాల నరేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లవంగ రాకేష్ వంజరి గుండ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పూడూరులో..

మేడ్చల్ మండలం పూడూరులో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం కార్యక్రమాన్ని మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడికి కడుపు నిండా మూడు పూటలా అన్నం పెట్టాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది అని ప్రశంసించారు. అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షన్ సింగరేణి పోచయ్య సొసైటీ మాజీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి అనంతరెడ్డి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదోడి ఇంటికి సన్నబియ్యం ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యం



మొయినాబాద్, నేడు న్యూస్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పేదవాడికి సన్నబియ్యం ఇవ్వాలన్నదే ముఖ్యలక్ష్యమని చేవెళ్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, బాకారం తాజా మాజీ ఉపసర్పంచ్ ఎలిగేపల్లి శ్రీనివాస్యాదవ్, రంగారెడ్డి జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ మహేందరముదిరాజు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బాకారం గ్రామంలో సన్నబియ్యం పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడి ఇంటికి సన్న బియ్యం చేరాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టడం పేద ప్రజలకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. ఉగాది, రంజాన్ పండుగల శుభసందర్భంగా పేద వారికి ప్రజా పంపిణీ ద్వారా సన్నబియ్యం పంపిణి చేసి నిర్వహించడం రాష్ట్రమంతా రేషన్ అర్హులైన లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. పేదవారికి పట్టెడు అన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని 3 కోట్ల పేదలకు దొడ్డు బియ్యం తినలేరని టీడీఎస్ బియ్యాన్ని దళారులు సైక్లినింగ్ చేస్తున్నారని సూచించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి మంచి ఆలోచన తీసుకోని పండుగ రోజు ప్రారంభించడం జరిగిందన్నారు. సన్న బియ్యం దేశంలోనే చరిత్రాత్మకం అని ఇది దేశ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. పేదవారికి కడుపునిండా అన్నం గుడ్డా ఇల్లు ఉండాలన్న ఉద్దేశం కాంగ్రెస్ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాకారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంది అనిల్ ముదిరాజ్, తొండుపల్లి రాములు, నారాయణపురం మహేందర్ ముదిరాజ్, మంగలి రాజయ్య, విష్ణు, మహేందర్, సిద్దేశ్, నర్సింహ్మా, రేషన్ డీలర్ వినోద్కుమార్, యశ్వంత్యాదవ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

* సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో మాజీ మేయర్ అమర్ సింగ్



పీర్జాదిగూడ, నేడు న్యూస్: పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం పాటుపడుతుందని పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ అమర్ సింగ్ అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంగళవారం రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ శివకుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని బియ్యం పంపిణీ చేశారు. ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న నాణ్యమైన రేషన్ సరఫరా, ముఖ్యంగా సన్న బియ్యం పంపిణీ, పేదవర్గాలకు అత్యంత లబ్ధిదాయకమని మాజీ మేయర్ అమర్ సింగ్ అభిప్రాయపడ్డారు. ప్రజలు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకొని, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదుగుల చంద్రారెడ్డి, పప్పుల అంజి రెడ్డి, బొడిగె కృష్ణ గౌడ్, వంగూరి పరమేష్, బండి శ్రీనివాస్ గౌడ్, సబీర్ హుస్సేన్, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

పీర్జాదిగూడలో సన్న బియ్యం పంపిణీ చేసిన తుంగతుర్తి రవి



పీర్జాదిగూడ, నేడు న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలోని సబ్బండ వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ నెరవేరుస్తుందని, ప్రతిపక్షాలు ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేయడం, వారు 10 ఏళ్లలో చేసింది ఏమీ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రునాయక్, కాంగ్రెస్ నాయకులు వంగూరి పరమేష్, కొల్తూరి సాయి, ఉమేష్ రెడ్డి, జోగు సోమయ్య, మహేశ్వరప్ప, సాయి, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై పోలీసుల తీరును ఖండించిన ఎమ్మెల్యే

కూకట్ పల్లి,నేడు న్యూస్ హెచ్ సీ యు లో పర్యావరణానికి ఎంతో మేలు చేసే 400 ఎకరాల భూమిని ప్రభుత్వం అమ్మడాన్నీ వ్యతిరేకిస్తూ విద్యార్థులు చేస్తున్న పోరాటంలో వారిని అమానుష్యంగా అరెస్టు చేయడం పై కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్రంగా ఖండించారు.

అక్కడ ఎన్నో జీవరాసులు ,అరుదైన తాబేళ్ళు,జింకలు,నెమళ్ళు వంటి జంతుజాలానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల తీవ్ర నష్టం చేకూరుతుందని భవిష్యత్ తరాలకు పర్యావరణము అందించాలని ముఖ్య ఉద్దేశంతో విద్యార్థులు చేస్తున్న పోరాటాన్ని పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం పునరాలోచించుకోవాలని సూచించారు..

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి


* డిసిసి అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి




మేడ్చల్ నేడు న్యూస్ పేద ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మేడ్చల్ లో పలు రేషన్ షాపులలో ప్రారంభించారు. ఈ సందర్భంగా హరి వర్ధన్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ చేసి మాట్లాడుతూ ఈ పథకం పేద ప్రజలకు ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, సీఎం రేవంత్ రెడ్డి చోరువ తోనే రాష్ట్రంలో పేదలకు సన్నబియ్యం పథకం అమలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక నరసింహారెడ్డి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు సత్యనారాయణ మేడ్చల్ మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్, మాజీ సబ్ ఉపసర్పంచ్ మర్రి నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భూముల ఆక్రమణ నిలుపకుంటే మరో తెలంగాణా ఉద్యమం

వర్కల శివకిశోర్ గౌడ్



బోడుప్పల్, నేడు న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో ఎమర్జెన్సీ తలపించే విధంగా పరిపాలన విధానం నడుస్తుందని ఓయూ టీఎస్ జెఏసి స్టేట్ కో కన్వీనర్ వర్కల శివకిశోర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెచ్ సీ యు భూముల ఆక్రమణ నిలిపివేయాలని, పర్యావరణాన్ని, జీవవైవిద్యాన్ని నష్టం చేకూర్చే విధానాలను మానుకోవాలని గత వారం రోజులుగా విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా కార్పొరేట్ అనుకూల విధానాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సర్కారు విద్యార్థుల పట్ల నిరంకుశత్వం వీడి విద్యార్థులతో చర్చించాలని వర్కల శివ గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టబడుదారులు ఎలాంటి పెట్టబడులను పెట్టకుండా భయపడే విధంగా రాష్ట్ర పరిపాలన నడుస్తుంది భవిష్యత్ తరాల కోసం 400 ఎకరాల భూమి అమ్మకుండా HCU యూనివర్సిటీ విద్యార్థుల పోరాటానికే తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్కరూ మద్దతు తెలుపుతూ ముందుకు కదలాలని అన్నారు. ఏది ఏమైనా కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఇట్లాంటి పరిపాలనను మనమే అడ్డుకోవాలి ఇది ఇలాగే కొనసాగితే మరో తెలంగాణా ఉద్యమం చావిచుడాల్సి వస్తుంది అని అన్నారు.

## బొగ్గు ఉత్పత్తి లో ఇల్లందు ఏరియా అగ్రగామి..

ఇల్లందు,నేడున్యూస్: సింగరేణి ఇల్లందు ఏరియా జిఎం కార్యాలయం నందు మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏరియా జిఎం వీసం కృష్ణయ్య బొగ్గు ఉత్పత్తి,రవాణాకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.మార్చి2025 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 5.45 లక్షల టన్నులకు గాను 3.33 లక్షల టన్నుల బొగ్గు చేసి 61 శాతం ఉత్పత్తి సాధించడం జరిగిందన్నారు.1.74 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం ద్వారా,0.75 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా,ఆర్సిహెచ్పి ద్వారా 1.10 ఇల్లందు ఏరియా నుండి మొత్తం 3.58 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగిందని తెలిపారు.మార్చి నెలలో 45 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని తెలిపారు.అదే విధంగా ఇల్లందు ఏరియాకు కేటంచిన వార్షిక బొగ్గు లక్ష్యం 41.30 లక్షల టన్నులకు గాను 42.75 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 104 శాతంతో అన్ని ఏరియాల కంటే ప్రథమ స్థానం లో నిలిచిందని పేర్కొన్నారు.రక్షణతో, క్వాలిటీ తో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు,సూపర్వైజర్స్,యూనియన్ నాయకులకు,ఉద్యోగులకు జిఎం ప్రత్యేకం అభినందనలు తెలిపారు.

